# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 13 జూలై 2024 **తెలంగాణ ప్రాంతీయం**




# పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**-నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం**

**-ముఖ్యంగా అతిథిగా పాల్గొన్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**చేవెళ్ల జులై 12 (నినాదం న్యూస్):**
పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలందరి పైన ఉండాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ లో పోచమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవము, బోనాల ఉత్సవాల కార్యక్రమంను, పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాత, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ్యుడు కాలే యాదయ్య, కాంసెన్సీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించు కొని వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్టాపన, బోనాల ఉత్సవాల కార్యక్ర మంలో పాల్గొనడం సంతోషకరమని ఆకాంక్షిం చారు. గ్రామ ప్రజలు చల్లంగా ఉండాలని గ్రామ దేవతల ఆలయాలను నిర్మించి, ఆ తల్లి చల్లని ఆశీస్సులు ఉండడానికి కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో, ఉండాలని అమ్మవారిని కోరమ న్నారు. అనంతరం అమ్మవారికి ప్రతీక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పాడాల వెంకటస్వామి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మర్పల్లి కృష్ణారెడ్డి టిపిసిసి సంయుక్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పడాల ప్రభాకర్ కూమర్ చైర్మన్ ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు కాలనీవాసులు తదితరులు భారీగా పాల్గొన్నారు.





# మక్లూర్‌లో పట్టాలు మారుతున్నాయ్



**• అసైన్డ్ నుంచి పట్టా భూములుగా మార్పు • ఎకరానికి లక్ష నుంచి లక్షన్నర వసూల్**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 12 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న అసైన్డ్ భూములు పట్టా భూములుగా మార్చిడి జోరుగా జరుగుతోంది. ప్రభుత్వం ధరణి ఆప్షన్లు ఇవ్వనలేదు. కలెక్టర్లకు ధరణి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఇచ్చిందే కొత్త ప్రభుత్వం ఏర్పడి పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాతనే. కానీ నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే అసైన్డ్ భూములు కాస్తా పట్టా భూములుగా మారిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు ఉన్నతహసీల్దార్ ప్రారంభించిన వ్యవహారం ఇప్పటికి కొనసాగుతుంది. మాక్లూర్ మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన చెరువు శిఖం భూమికి పట్టాలు పుట్టుకురావడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. చిన్నపూర్ గ్రామానికి చెందిన వీడీసీ తమ చెరువు శిఖం భూమిని గ్రామ ప్రజాప్రతినిధులుగా చెప్పుకుంటున్న ఇతర గ్రామాలకు చెందిన వారు కబ్జా చేయడాన్ని అడ్డుకున్నారు. అయితే వారు దర్జాగా శిఖం భూమికి పట్టాలు తీసుకుని రావడంతో వారే ఖంగుతిన్నారు. చివరకు మాజీ సర్పంచ్‌లు గ్యాంగ్ లుగా ఏర్పడి పట్టాలు పొందడమే కాకుండా దాని చుట్టు పెన్సింగ్ వేయడంతో

# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలి

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్**

**ఖమ్మం, జూలై 12, ( నినాదం న్యూస్ ):**
గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి గిరిజనుల కోసం అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా-శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్య, పోలీస్, మిషన్ భగీరథ, ఎస్టీ సబ్ ప్లాన్ తదితర అంశా లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. -మిగతా 2లో






# పోలీస్ స్టేషన్ ఆకస్మికగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ

**మల్లాపూర్, జులై 12 (నినాదం న్యూస్):**
జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ భీమ్ రావు మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్ లను, స్టేషన్‌ను, పోలీస్ స్టేషన్ పరిసరలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.

# కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

**- జవహర్ నగర్ అంబేద్కర్ నగర్‌కు చెందిన వెంకటేశంకు గాన కోకిల అవార్డు**

**జవహర్ నగర్ జూలై 12: నినాదం న్యూస్**
ఉద్యమం ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అందులో కళాకారులు ముందం జలో ఉన్నారని, కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమె ంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. ఉత్తర తెలంగాణలోని కవులు, కళాకారులకు, ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెం ట్ ఆధ్వర్యంలో ఉద్యమ గాన కోకిల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, జిల్లాలకు చెందిన 40 మంది కళాకా రులకు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్, అవార్డులను అందజేసి గౌరవిం చారు. జానపద కళా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అంబేద్కర్ నగర్ కు చెందిన కాను గంటి వెంకటేశం -మిగతా 2లో



# అల్వాల్ డివిజన్ మొదటి స్థానంలో ఉంచుతాను

## - కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జూలై 12 (నినాదం న్యూస్)**

అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి రాంనగర్ కాలనీ పంజాబ్ కమ్యూనిటీ హాల్ దగ్గర, పరిసర ప్రాంతాలలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించి, వ్యర్థ బిల్డింగ్ మెటీరియల్ కుప్పలను, చెత్త చెదారాన్ని తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు కార్మికులకు మెటీరియల్ తొలగించాలని తెలిపారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాలనీ వాసులకు సూచనలు ఇచ్చారు. కాలనీలలో ప్రతి సమస్యను పరిష్కరించి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. మున్సిపల్ అధికారులు రంజిత్ రెడ్డి, ఇస్తారి, సి వరేజ్, జలమండలి అధికారి శేఖర్, ఏఎస్ఎఫ్‌లు భాస్కర్, వెంకటేష్, బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, ప్రవీణ్, రహమత్ ఖాన్, ఆరిఫ్ ఖాన్, పోచయ్య, భాటియా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## - ఖాళీ ప్రదేశాల యజమానులకు నోటీసులు అందించాలి

## - మున్సిపల్ కమిషనర్ అభిషేక్



**ఖమ్మం జులై 12, (నినాదం న్యూస్)**

పారిశుద్ర పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అన్నారు. శుక్రవారం నగర పరిధిలోని 2,4,13 డివిజన్లో మున్సిపల్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వర్కర్స్ తో మాట్లాడి ఏ టైం కి వస్తారు రోజువారి పనులు ఏమేం చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశాల్లో చెత్త లేకుండా చూసుకోవాలని, ఖాళీగా ఉన్నప్పుడు యజమానులకు నోటీసులు అందించి ఆయా ప్రదేశాలను శుభ్రం చేసి, వారి నుండే రుసుమును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంని దృష్టిలో ఉంచుకొని రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, కావలసిన చోట్ల కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సిబ్బందికి సూచించారు రోటరీ నగర్ లోని మార్కెట్ ని సందర్శించి ఆ మార్కెట్ ఎందుకు ఎవరు వీధి వ్యాపారులు అమ్ముకోవడానికి రావటం లేదని ఆరా తీయడం జరిగినది అక్కడ ఏమేం సౌకర్యాలు లేవు ఎందుకు ఎవరు ఇక్కడ ఉండటం లేదనేది గల కారణాలను మార్కెట్ సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకురావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట స్థానిక కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, నీరజ, నాగుల్ మీరా, ఈ ఈ కృష్ణ లాల్, డి ఈ ధరణి, ఏ ఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంస్కృతిక శాఖలో పని చేస్తూ అనేక కళా ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులను అందుకున్నాడు. మూడవ అవార్డు శుక్రవారం కరీంనగర్ లో ఉత్తమ ఉద్యమ గాన కోకిల అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



గిరిజన హాస్టళ్లను గురుకులాలుగా మార్చి, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల, ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. డా. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం అమలుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ట్రైకార్ పథక లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. పోడు పట్టాలపై విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కొన్నిచోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని, పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు, వసతులు కల్పించాలన్నారు. గిరిజన వికాసంపై గిరిజనుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉంచే స్వీపర్లు లేరని, క్లినింగ్, నిర్వహణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల వివరాలు సమర్పించాలన్నారు. గిరిజనుల కేసులపై వెంటనే స్పందించాలన్నారు. సింగరేణి, ఏన్కూరు మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేపట్టిన వారికి బిల్లులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎన్ని నిధులు మంజూరు అయినది, ఖర్చు, మిగులుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. గిరిజన భవన్ నిర్వహణ చేపట్టి, వాడుకలో తేవాలన్నారు. తండాలు, గ్రామ పంచాయతీ గా మారిన చోట, భవనాలు నిర్మించాలని, ఉపాధిహామీ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యులు తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు జరుగుతుందన్నారు. ఆర్వోఎఫార్ క్రింద 2022లో క్రొత్త దరఖాస్తులు స్వీకరించి 6589 మందికి 13 వేల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. ఎకో టూరిజంలో గిరిజనులకే ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరివికాసం క్రింద 318 బోర్లు, అవసరమైన చోట్ల విద్యుత్ లైన్లు, మంజూరు చేశామన్నారు. జిల్లాలో 4800 మంది ఎస్టీ లకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 24647 మంది గిరిజనులకు ప్రతినెలా రూ. 6.85 కోట్ల చేయూత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. 18202 మంది గిరిజనులకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కు రూ. 21.86 కోట్లు ఇచ్చామన్నారు. ఉపాధి హామీ క్రింద గత సంవత్సరం రూ. 26.57 కోట్లు వేజ్ పేమెంట్ క్రింద గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. జిల్లాలో 1216 పాఠశాలల్లో 60380 మంది విద్యా ర్థులు ఉండగా, ఇందులో 19181 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని, 4346 మంది ఉపాధ్యాయులు ఉండగా, 669 గిరిజన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. పిల్లలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బోధన ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 59500 మంది గిరిజన రైతులు ఉన్నట్లు, వారందరికీ పథకాల లబ్ది అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ శాఖ ద్వారా 11 ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 6 కేసుల్లో విచారణ పూర్తి చేసినట్లు, మిగిలినవి విచారణలో ఉన్నట్లు తెలిపారు. 2020 నుండి ఇప్పటి వరకు 121 కేసుల్లో పరిహారం అందించినట్లు కలెక్టర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కి వేగంగా పథకాలు అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాపణలు తీసుకొని వచ్చిన వారినుండి, విజ్ఞాపణలు తీసుకొని, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కమీషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి నరేశ్ కుమార్, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రాసలీలలు

## - రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్న భర్త

**ఖమ్మం, జూలై 12(నినాదం న్యూస్) :**

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాంబాబు పండంటి కాపురంలో చిచ్చు పెట్టాడు. ఓ కేసు విషయంలో కోర్టు చుట్టూ తిరుగుతూ ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయిన కుటుంబానికి సాయం చేస్తున్నట్లు నమ్మించి ఇల్లాలిపై కన్నేశాడు.చెల్లీ.. బుజ్జీ అంటూ వరుస కలిపి మాయమాటలతో దగ్గరై చివరికి అనుకున్నంత పనిచేశాడు. ప్రస్తుతం ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమవగా వివరాలు ఇలా ఉన్నాయి.ఆర్థిక సమస్యలు తీరుతాయని ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాంబ్ స్క్వాడ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు రాంబాబు. అయితే ఓకేసు నిమిత్తం కోర్టుకు వచ్చిన త్రివేణితో సన్నిహితంగా మెదులుతూ స్నేహం పెంచుకున్నాడు.అనంతరం వెస్టీజ్ మార్కెటింగ్‌లో చేరితే ఆర్థిక సమస్యలు తీరుతాయని పలుమార్లు త్రివేణిని తనవెంట తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే త్రివేణిని శారీరకంగ లొంగదీసుకుని కోరికలు తీర్చుకున్నాడు. అయితే కొద్ది రోజులకు త్రివేణి, రాంబాబుల వ్యవహారంలో అనుమానం వచ్చిన త్రివేణి భర్త నాగేంద్రబాబు.ఒకరోజు వారిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు.అయితే నాగేంద్రబాబుపై దాడి చేసేందుకు రాంబాబు, త్రివేణిలు ప్రయత్నించారు. ప్రేమించి కూలాంతర వివాహం చేసుకున్న నాగేంద్రబాబు..అయితే వారినుంచి తప్పించుకున్న నాగేంద్రబాబు కానిస్టేబుల్ రాంబాబుపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం సీపీ సునీల్ దత్ ను కలిసి వేడుకున్నాడు.త్రివేణి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లో ఇద్దరూ ఏకాంతంగా ఉన్న వీడియోలను అధికారులకు చూపించాడు. దీంతో కానిస్టేబుల్ రాంబాబుతోపాటు త్రివేణిపై ఖానాపురం పోలీసులు కేసునమోదు చేశారు. పదిసంవత్సరాల క్రితం త్రివేణిని ప్రేమించి కూలాంతర వివాహం చేసుకున్న నాగేంద్రబాబు దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. అయితే ఈ దారుణానికి పాల్పడిన కానిస్టేబుల్ రాంబాబుపై కఠిన చర్యలు తీసుకొని, విధుల నుంచి సస్పెండ్ చేయాలని బాధితుడి తరఫు బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# మాక్లూర్‌లో పట్టాలు మారుతాన్నాయ్..

(మొదటి పేజీ తరువాయి..)

వివాదం రాజుకుంది. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో అసైన్మెంట్ భూముల పట్టా మార్పిడి అడ్డదారిలో దర్జాగా జరుగుతుంది. అసైన్మెంట్ భూముల నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి ఇస్తా రీతిగా అడ్డదారుల్లో అసైన్మెంట్ భూముల పట్టాల మార్పిడిలను పరంపర జరుగుతుంది. అసైన్మెంట్ నిబంధన ప్రకారం గతంలో ప్రభుత్వం నుంచి జారీ చేయబడ్డ ఆ భూములను ఆ వ్యక్తులు అమ్మడం కానీ ఇతర వ్యక్తులు వాటిని కొనుగోలు చేయడం అనే విషయాలు ఉండనే ఉండవు. ఒకవేళ అసైన్మెంట్ భూమికి సంబంధించిన పట్టా దారుడు మరణిస్తే అతని కుటుంబ సభ్యుల పేరు మీద ఆ పట్టాను మార్పిడి చేసే అవకాశం ఉంటుంది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గల మాక్లూర్ మండలానికి గత ఏడాది రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నిర్మల్‌లో డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేసిన ఆ అధికారి మాక్లూరు మండలానికి తాసిల్దార్ విధులు నిర్వహించేందుకు వచ్చాడు. అసైన్మెంట్ భూములన్ని ప్రభుత్వ ఆదేశాల ఉన్నతాధికారుల సూచనల మేరకు నిషేధిత ప్రొహిబిటెడ్ జాబితాలో పొందుపరచబడి ఉంటాయి. కానీ మాక్లూర్ మండలంలో సరికొత్త నిర్వచనానికి ఆ రెవిన్యూ అధికారి నాంది పలికి మామూళ్ల పర్వానికి తెరలేపినట్లు మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది. నిషేధిత జాబితాలో గల అసైన్మెంట్ భూముల పట్టాల మార్పిడికి ఒక రేటును ఫిక్స్ చేసి ఆ తాసిల్దార్ ఈ తతంగాన్ని అంత నడుపుతున్నట్లు జిల్లాలో జోరుగా చర్చనీయాంశమైంది. ఈ తతంగమంతా నడిపించేందుకు మాక్లూర్ మండలానికి అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిర్మల్ నుంచి బదిలీపై వచ్చిన ఆ రెవెన్యూ అధికారి నలుగురు ఏజెంట్లను సైతం పెట్టుకున్నట్లు మాక్లూరు జనం చెవులు కొరుక్కుంటున్నారు. నిషేధిత జాబితాలో ఉన్న అసైన్మెంట్ భూములను ఇతరుల పేరిట పట్టాలుగా మార్చాలంటే నిబంధనలను అతిక్రమించడమే అవుతుంది. కానీ మాక్లూరు మండలంలోని ఆ రెవెన్యూ అధికారికి ఈ నిబంధనలేవి వర్తించడం లేనట్లు కనబడుతుంది. దర్జాగా సాదా బయ్ నామాలకు పేరుతో అసైన్మెంట్ భూములను కొనుగోలు చేసిన వారి పేర్ల మీద ఆన్లైన్లో పట్టా మార్పిడి చేస్తున్నాడు. మాక్లూర్ మండలంలోని మెట్ పల్లి, అమ్రాద్, చిక్లి, గుంజలి, లక్మాపూర్, ధర్మోరా, మెట్టు, గొట్టుముక్కుల, మాక్లూర్ మండల కేంద్ర శివారులలో వందల సంఖ్యలో ఎకరాల అసైన్మెంట్ భూములు ఉన్నాయి. మాక్లూర్ మండలానికి చెందిన ఆ తాసిల్దార్ నలుగురు ఏజెంట్లను మధ్యవర్తులుగా పెట్టుకొని తన చేతికి మట్టి అంటకుండా అసైన్మెంట్ భూముల వ్యవహారాలను సెటిల్మెంట్లు చేయిస్తున్నాడు. ఒక్కో ఎకరానికి నలుగురు ఏజెంట్లు ద్వారా లక్ష నుంచి లక్షన్నర వరకు ముడుపులు వసూలు చేస్తూ దర్జాగా అసైన్మెంట్ పట్టాలను పేర్ల మార్పిడి చేస్తు ఆన్లైన్లో ఎక్కిస్తున్నట్లు మండలం అంతా కోడై కూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు ఉన్న తహసీల్దార్ జీహెచ్ఎంసీకి బదిలీ అయి వెళ్లకముందు ప్రారంభమైన అసైన్డ్ పట్టాల మార్పిడి వ్యవహారం ఇప్పుడు కూడా కొనసాగుతోంది. ఈ అసైన్మెంట్ పట్టాల పేర్ల మార్పిడి వెనుక రెవిన్యూలో గలిగిన లొసుగులను వాడుకొని దర్జాగా కోట్ల రూపాయల డబ్బును రైతుల వద్ద నుండి మధ్యవర్తులను పెట్టుకుని వసూలు చేసినట్లు తెలిసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో లేని మండలంలో అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ రెవెన్యూ యంత్రాంగం చేస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తుంది. ఇక్కడ జరుగుతున్న వసూళ్ల వ్యవహారం రెవెన్యూ యంత్రాంగానికి తెలిసే జరుగుతుందని గుసగుసలున్నాయి. ఈ నెల 11న రెవెన్యూ అధికారులు అక్కడ సర్వే నిర్వహించిన వివరాలు బహిర్గతం చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

# జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య




**పాలేరు జూలై 12(నినాదం న్యూస్)**

హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ)లో జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టులపై పోలీసుల దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు అన్నారు. పోలీసులు దాడిని నిరసిస్తూ శుక్రవారం జర్నలిస్టు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ధర్నా నిరసన ర్యాలీ చేపట్టారు. జర్నలిస్టులపై పోలీసు దాడులు అరికట్టాలి, పోలీసుల జులుం నశించాలి, దాడికి పాల్పడిన సిఐను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ గట్టిగా నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకొస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటాని విమర్శించారు. జర్నలిస్టుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ జీ తెలుగు న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసిన సిఐను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ప్రజా పాలన అంటూ ఓ పక్క పాలకులు చెబుతుండగా సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై పోలీసుల దాడి హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజా పాలనలో పాలకుల పనితీరుకు పోలీసుల వైఖరి పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. ఇలాంటి చర్యల పట్ల పాలకులు తక్షణమే స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టి తహసిల్దార్ గౌరీశంకర్ కు వినతిపత్రం అందించారు. స్పందించిన తహసిల్దార్ జర్నలిస్టులపై పోలీసుల దాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు మందుల నాగరాజు, పెంటమళ్ల కోటయ్య, నాగిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు సివరాజ, నర్సింహారావు, గొలుసు ఆంజనేయులు, ఎన్డీ కర్ణ, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు నేలకొండపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, నాయకులు వడ్లముడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్, రాంచందర్ రావు, అమాద్మి శ్రీనివాస్, శ్రీను, శ్రావణ్, తుమ్మ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్, జులై 12 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల సమస్య ని వార్త కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ రిపోర్టర్ శ్రీ చరణ్ పై పోలీసుల దాడిని ఖండిస్తూ మల్లాపూర్ మండలం జర్నలిస్ట్ లు ఎమ్మార్వో వీర్ సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వలకు మధ్య వారధిగా పని చేసే జర్నలిస్ట్ లపై ఇలా దాడులు చేయడం సరికాదని అన్నారు. జర్నలిస్ట్ పై దాడి చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను బిసి-ఎలో చేర్చాలి



**అల్వాల్, జూలై 12నినాదం న్యూస్)**

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ దొంతర బోయిన కృపసాగర్ ముదిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు మండల రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఆనంద్ భాగ్, అంబేడ్కర్ విగ్రహ కూడలిలో ముదిరాజుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలంటూ తెలంగాణ ముదిరాజ్ మహా సభ పిలుపు మేరకు మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దొంతరబోయిన కృపాసాగర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఇంచార్జ్, పెంట నర్సిహ్మ ముదిరాజ్, ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొరే రవికాంత్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత అధ్యక్షులు పండగ బాలు ముదిరాజ్, రామంతాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్, ముందుగా డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు, గత ఎన్నికలలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలంటూ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, మల్కాజ్గిరి మండల ఉపాధ్యక్షులు కటికల భిక్షపతి ముదిరాజ్, కోశాధికారి దండు ప్రసాద్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శులు, శివంది ఆంజనేయులు ముదిరాజ్ , వాతపు భూమయ్య ముదిరాజ్, ఎం.సురేష్ ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకుపైగా ఉండి ఇతర కులాల కన్నా అధిక శాంతం కలిగిన ముదిరాజులు రాజకీయంగా, సామాజికంగా, విద్యా పరంగా, ఆర్థికంగా కానీ, ఎదుగుదళ లేక ఇతర వర్గాల క్రింద పనిచేస్తూ బానిస బతుకులకు అలవాటు పడి బతుకు వెళ్ళదీస్తున్నారు అన్ని అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల వేళ మాయ మాటలు చెప్పి ముదిరాజ్‌లను మోసం చేస్తున్నాయన్నారు. రేవంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని నమ్మి లక్షలాది మంది మా ముదిరాజులు ఓట్లు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, ఎన్నికల హామీలో రేవంత రెడ్డి ముదిరాజులను బిసి. "డి" నుండి బిసి "ఏ" లోకి మార్చేందుకు సుప్రీం కోర్ట్ లో పెద్ద లాయర్లను పెట్టీ న్యాయం జరిగేవరకు కృషి చేస్తామని అన్నారు. అతిపెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజులు చేపలు పట్టడం, ప్రకృతి పరంగా దొరికే పండ్లను అమ్ముకొని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారిని ఆర్థికంగా ధనవంతులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని, ఎన్నో హామీలను ఇచ్చి ప్రభుత్వం వచ్చి 6 నెలలు దాటినా ఇంతవరకు ఏ ఇక్కటి అమలుకు నోచుకోలేదని భాధను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జవహర్నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోమా నర్సింగ రావు ముదిరాజ్, సంఘం నాయకులు మాచర్ల సాయి ముదిరాజ్, పోచమైన నగేష్ ముదిరాజ్, బి.మల్లేష్, మైసయ్య, శ్రీనివాస్, సంపత్, కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్**

**కేసముద్రం, జూలై 12, (నినాదం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చి హామీలన్నీ అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ అన్నారు. శుక్రవారం ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టల్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నీలం దుర్గేష్ మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు ముదిరాజు కులస్తులను బిసి డీ నుంచి బిసి ఏ లోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 15వ తారీకు నుండి 20 తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయనున్న ముదిరాజ్ మహాసభ పోస్టల్‌ను ఆవిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలుకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చి హామీలన్నీ అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ అన్నారు. శుక్రవారం ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టల్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నీలం దుర్గేష్ మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు ముదిరాజు కులస్తులను బిసి డీ నుంచి బిసి ఏ లోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 15వ తారీకు నుండి 20 తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయనున్న ముదిరాజ్ మహాసభ పోస్టల్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి సూరయ్య, శ్రీనివాస్, అశోక్, విజేందర్, శ్రావణ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సునిల్, మండలం లోని ప్రతి గ్రామం నుంచి సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌గా బాధ్యతలు

**-శుభాకాంక్షలు తెలిపిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం**

**చేవెళ్ల జులై 12(నినాదం న్యూస్):-**

హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్,చాచా నెహ్రూ పార్క్ఎదురుగా ఐదవ అంతస్తులో షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన నాగరిగారి ప్రీతమ్ గారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ తరపున జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని షెడ్యూల్ కులాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా సంపూర్ణంగా ఆర్థికంగా ఎదగడానికి పథకాలను అర్హులైనటువంటి వారికి ఇవ్వాలనికోరారు. షెడ్యూల్ కులాలకు పథకాలు అర్హులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా షెడ్యూల్ కులాలలోని పేదరికంలో ఉన్నటువంటి వారికి పథకాలు అందేలా కృషి చేయాలి అన్నారు.

## బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

**-మరో ఇద్దరికి గాయాలు**

**చెవుల జూలై 12 (నినాదం న్యూస్):-**

బైక్ పైనుంచి కింద పడి తీవ్ర గాయాలతో ఒక వ్యక్తి మృతి చెందిన, ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామానికి చెందిన చాకలి రాజేష్ తండ్రి చాకలి వీరయ్య వయసు 16) సంవత్సరాలు, పోతురాజు వినయ్, అభిషేక్, కలిసి గురువారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో బైకుపై దామరగిద్ద నుండి చేవెళ్ల వస్తుండగా, మార్గ మధ్యలో మోడల్ కాలనీ సమీపంలో పోతురాజు వినయ్ నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. వినయ్ అభిషేకు స్వల్ప గాయాలవగా, రాజేష్ కి తలకి తీవ్ర గాయాలవడంతో మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రాజేష్ చికిత్స పొందుతూ శుక్రవారం తేదీ 12, 7,2024 రోజున మధ్యాహ్నం ఒకటి గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడు తండ్రి చాకలి వీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకొని పోలీసులు తెలిపారు.

## రోడ్డు విస్తరణలో అంబేద్కర్ కూడలిని అభివృద్ధి చేయాలి

**భీమదేవరపల్లి జూలై 12 (నినాదం న్యూస్)**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమిలి వారి పల్లి మండలం ముల్కనూర్ సెంటర్లో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని, అమరవీరుల స్తూపం రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించకుండా జంక్షన్‌గా ఏర్పాటు చేసి కూడలిని అభివృద్ధి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ కృష్ణారెడ్డికి, డి.ఈ మనోహర్ లకు శుక్రవారం జేఏసీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. త్వరలోనే రవాణా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌ని కలసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, డాక్టర్ ఏదులపురం తిరుపతి, చెప్యాలా ప్రకాష్ ఎమ్మార్పీఎస్ నాయకుడు మాట్ల వెంకటస్వామి, రేణిగుంట్ల బిక్షపతి కండె సుధాకర్,ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

**భీమదేవరపల్లి జూలై 12(నినాదం న్యూస్)**

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌కు చెందిన బొల్లంపల్లి రాజుపై భూ తగాదాలో అదే గ్రామానికి చెందిన సిరికొండ గోపాల్ గత మూడు రోజుల క్రితం కులం పేరుతో దూషించాడు. దీంతో బొల్లంపల్లి రాజు శుక్రవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో, సిరికొండ గోపాల్ , సిరికొండ భూమయ్య, సిరికొండ లక్ష్మిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ఇదే విషయమై భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్యాగలసారయ్య ముల్కనూరులోని అంబేద్కర్ కూడలి వద్ద మాట్లాడుతూ దశాబ్దాలుగా కులాన్ని వదిలి ప్రజా సంఘాలుగా జేఏసీగా ఎస్సీ ఎస్టీ బీసీ సమస్యలపై పోరాటం చేస్తున్నామని, అంబేద్కర్ సంగం మండల బాధ్యుడైన బొల్లంపల్లి రాజును ఇలా దూషించడం సరైనది కాదని అన్నారు. పోలీసు వారు తమకు సరైన న్యాయం చేయాలని తెలుపుతూ మరో మూడు రోజుల్లో తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రభాకర్, రేణిగుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి సదానందం, మాట్ల వెంకటస్వామి,గజ్జల రమేష్, పచ్చునూరి కర్ణాకర్, తాడూరి చిరంజీవి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, గడిపే అరుణ్, గడిపి చంటి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి ఆత్మహత్యకు కారణమైన నిందితుల అరెస్టు




**మిర్యాలగూడ, జులై 12,(నినాదం న్యూస్) :** ప్రేమ పేరుతో యువతిని వేధింపులకు గురిచేసి,ఆమె ఆత్మహత్యకు కారకులైన ఇరువురు నిందితులను నల్గొండ జిల్లా మాడుగులపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో నిందితుల వివరాలను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు శుక్రవారం వెల్లడించారు. మాడు గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ ఆవాసగ్రామమైనచింతలగూడెం కాలనీకి చెందిన కొత్త కళ్యాణి అనే యువతిని అదే గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధు అనే యువకులు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేసినట్లు తెలిపారు. వేధింపులు శృతి మించి కళ్యాణి ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడదామని సదరు యువకులు బెదిరించడంతో ఈనెల ఆరో తారీఖున వారి వేధింపులు తాళలేక యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల తొమ్మిదో తారీఖున సదరు యువతి ప్రాణాలు కోల్పోయింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు నిందితులపై నూతన బి ఎన్ఎస్ 108 కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు న్యాయమూర్తి సమక్షంలో బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని రికార్డ్ చేసుకుని దర్యాప్తు చేపట్టారు.శుక్రవారం నార్కట్ పల్లి -అద్దంకి రహదారి పై నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు.

**మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు**

మహిళల పట్ల అరచితంగా ప్రవర్తిస్తే ఎంతటి వారికైనా కఠిన శిక్షలు తప్పవని డిఎస్పీ కే.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. కఠినంగా మారిన నూతన భారత న్యాయసంహిత చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.మహిళలు,బాలికలకు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా పోలీసులకు సమాచారం అందించాలని, అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ తోపాటు 100,181,1091 తదితర నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచి దర్యాప్తు చేపడతామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ వీరబాబు, మాడుగులపల్లి ఎస్సై శోభన్ బాబు, సిబ్బంది వున్నారు.

---

## కేజీబీవీలలో రిటైర్మెంట్ మహిళా కార్మికులకు

# రూ.25 లక్షలు పెన్షన్ ఇవ్వాలి

### ఐఎఫ్‌టియు డిమాండ్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 12(నినాదం న్యూస్ )**

ఆసిఫాబాద్ జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ ,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ను 61 సంవత్సరాలు నిండిన వారిని రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేయడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఇఫ్టు,ఆధ్వర్యంలో కొమురంభీం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అధికారి (ఏ.ఓ.) రఫతుల్లాకి మెమోరాండం అంద జేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్‌ను వృద్ధాప్యం పేరుతో తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని వారికి ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్స్ అందజేయ కుండా ఈ విధంగా తొలగించడం అన్యాయం అన్నారు. దాదాపు గత 20 ఏళ్ల నుండి ఈ పాఠశాలలో పనిచేసిన, విద్యార్థులకు సేవలు అందజేసిన, విద్యాభివృద్ధికి కృషి చేసిన నాన్ టీచింగ్ వర్కర్స్‌ను నిర్లక్ష్యం వహించటం సరికాదన్నారు. ఉపాధి కోల్పోవడం వలన ఈ వృద్ధాప్యంలో తమ జీవనం ఎలా కొనసాగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చింది. దీనిలో కేజీబీవీ, మోడల్ స్కూల్, యుఆర్ఎస్ నాన్ టీచింగ్ వర్కర్స్ కూడా అనేక సమస్యలతో సతమతమవుతు న్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 25 లక్షలు, 6000 రూపాయల పెన్షన్ సౌకర్యం, ఉద్యోగాలు కోల్పోతున్న వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టు) గా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు నాయకులు పోషన్న , పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, జిల్లా నాయకులు కుర్సెంగా హరిశ్చంద్ర ప్రసాద్, కేజీబీవీ కార్మికులు ధోనే బాయక్క, ఆత్రం లక్ష్మీ, ఐలవేని రాజుబాయి, గడ్డం లక్ష్మీ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.




---

# ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు

**-పేదలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ**
**-యువకులకు వాలీ బాల్ కిట్లు, హెల్మెట్లు పంపిణీ**
**-శ్రీనివాస్ రావు, జిల్లా ఎస్పీ**

**సిర్పూర్, జూలై 12(నినాదం న్యూస్)**

ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం కౌటాల మండలం తమ్మిడి హేటి గ్రామంలో నిర్వహించిన పోలీసులు మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండలం తుమ్మిడి హెటి గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాగజ్నగర్ షణ్ముఖ ఆసుపత్రి వైద్య సిబ్బంది శిబిరంలో వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని నిరుపేదలకు పోలీసుల దుప్పట్లు బియ్యం పంపిణీ చేశారు. అదేవిధంగా యువకులకు వాలీబాల్ కిట్లు, హెల్మెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సమస్యలు ఆత్మహత్యలతో పరిష్కారం కావన్నారు. ఇటీవల కాగజ్ నగర్ మండలంలోని గజ్జిగూడలో భర్త మద్యానికి బానిస అయ్యాడని భార్య ముగ్గురు పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటన చోటు చేసుకుందన్నారు. సమస్యలుంటే 101కు ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని, అవసరమైతే తనవరకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ శ్రీనివాస్ రావు సూచించారు. అదేవిధంగా గంజాయి మహమ్మారికి బానిసలు కావద్దని సూచించారు. మద్యం మత్తులో భార్య, బిడ్డలు బంధువులు అనే తేడా లేకుండా నేరాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. మత్తు పదార్థాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువకులు గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన హితవు పలికారు. కాగజ్నగర్ డి.ఎస్.పి కరుణాకర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ బ్యాంకుల పేరిట ఆధార్ కార్డు నెంబర్లు, అకౌంట్ నెంబర్లు, ఓటిపిలను అడిగితే చెప్పవద్దని, సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కౌటాల ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్సైలు మధుకర్, నరేష్, పోలీసు సిబ్బంది,స్థానిక నాయకులు విలాస్, బందు,ప్రకాష్, వసంత్,భాస్కర్, ఫాదర్ టామ్, ఆర్.ఎం.పి డాక్టర్లు పాల్గొన్నారు.








# గుమస్తా సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులు గా బొల్లు సోమేశ్వర్, కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి**

**కేసముద్రం జూలై 12 (నినాదం న్యూస్)**



ఇఫ్టూ అనుబంధ కేసముద్రం గుమస్తాల సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్, రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆరెపు మధు, సిరికొండ శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలుగా లెక్కల దేవేందర్ రెడ్డి, బానోత్ హన్మ, కోశాధికారిగా ఆకారపు రవీంద్రాచారి, గౌరవ సలహాదారులుగా బైరు శ్రీనివాసులు, మిరియాల యాకయ్య, బొల్లు చంద్రయ్య, కూన సారయ్య, ముత్యాల స్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కమిటీలో తమకు బాధ్యతలు అప్పగించినందుకు సహకరించిన గుమస్తా సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం విధిగా ఇవ్వాలి

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి**

**అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా పోషణోత్సవ్**

**కరీంనగర్, జులై 12(నినాదం న్యూస్ )**




విద్యార్థులకు బాల్యం దశ నుండే పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని రోగనిరోధక శక్తిని విధిగా పెంచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ పోషణోత్సవ్ పేరుతో నిర్వహింపబడిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పౌష్టికకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన చాలా ధృడంగా ఉండడమే కాకుండా వివిధ పనులను ఉషారుగా చేపడుతామని చెప్పారు. చాలామంది ఆహారాన్ని చక్కగా తీసుకోకపోవడం వలన వివిధ సమస్యలు తలెత్తుతాయని కార్యకలాపాలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పారు.విద్యార్యులకు రోజు చక్కటి ఆహారాన్ని అందజేయాలని తెలుపుతూ తద్వారా వారు ధృడంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకమైన దినోత్సవాన ఆహారం యొక్క ప్రాముఖ్యతను స్నేహం యొక్క విశిష్టతను తెలియజేసిన వారు అవుతామని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు సైతం పౌష్టికరమైన ఆహారానికే మొగ్గు చూపాలని సూచించారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికై పౌష్టిక ఆహారం చాలా ప్రభావితం చేస్తుందని చెప్పారు. భారతదేశంలో చాలా మంది పౌష్టిక ఆహారంలేమితో తీవ్రంగా బాదపడటమే కాకుండా ఎదుగుదల లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. భారతదేశ ప్రభుత్వం సైతం విద్యార్థుల, పిల్లల పెరుగుదలకై చాలా నిధులును కేటాయించడమే కాకుండా ప్రతి ఒక్కరు చక్కటి పోషణలతో ముందుకు పయనించాలని చెప్పారు. మన దేశంలో కాకుండా విదేశాల్లో కూడా పోషణ విభాగానికి చాలా లాభాలు ఉన్నాయని వాటి విశిష్టతను పాత్రను తెలియజేయడానికై నేడు పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుల సమక్షంలో యజమాన్యం వారి సౌజన్యంతో ఆలోచింపజేసే విధంగా కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని చెప్పారు.వేడుకలలో భాగంగా చిన్నారులు వివిధ కూరగాయలు, పండ్ల ఆకారంలో విచ్చేసి ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్చార్జ్ ఏజీపీగా కట్కూరి వెంకట్రామిరెడ్డి

**మంథని జూలై 12 (నినాదం న్యూస్)**



మంథని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులకు ఇన్చార్జ్ ఏజీపీగా కట్కూరి వెంకట్రామిరెడ్డిని నియమిస్తూ శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కట్కూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తన నియామకనికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాన్యులకు న్యాయం అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. కట్కూరి వెంకట్రాంరెడ్డి నియామకం పట్ల మంథని బార అసోసియేషన్ ఎక్యుకూటింగ్ కమిటీ, జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.